స్థాపితము 1926 రజి02

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 312 :: హైదరాబాద్ శుక్రవారం 1 - 12 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

1966నాటికి మరో 10 వేల మంది డాక్టర్లు

న్యూఢిల్లీ, నవం 30: నాలుగువేలకు జనాభాకు ఒక డాక్టరు చొప్పున 1966నాటికి మొత్తము 119 00 డాక్టర్ల ఆవశ్యకత ఉండగా ప్రస్తుతము వైద్యకళాశాలలద్వారా లభించగల డాక్టర్ల సంఖ్య ఇప్పుడున్న 72వేల నుండి అప్పటికి 82వేలకు పెరుగగలదని నేడు దేశంలో డాక్టర్ల కొరతను గురించి లోకసభలో జరిగిన అరగంట చర్చకు జవాబిస్తూ కేంద్రమంత్రి శ్రీమతి. పి. కర్మార్కర్ తెలిపారు. ఆర్థికస్తోమత ప్రకారము వీలున్నంతగా డాక్టర్లను ఎక్కువచేయడానికే ప్రభుత్వము ప్రయత్నిస్తున్నదన్నారు.

ప్రైవేటు విమానయానసంస్థలకు లైసెన్సులు

రాజ్యసభలో బిల్లు ఆమోదము

న్యూఢిల్లీ, నవంబర్ 30

ఇండియన్ ఏర్ లైన్స్ కార్పొరేషన్ వారు, ఏర్ ఇండియా వారు విమానాలు నడుపనిరూట్లలో ప్రయివేటు విమానయాన సంస్థలకు లైసెన్సు నివ్వడానికి అనుమతించేబిల్లును నేడురాజ్యసభ ఆమోదించింది. ఇక ఈబిల్లు లోకసభ పరిశీలనకు పంపబడుతుంది.

హామర్షెల్డ్ హత్యోదంతం పునరావృత్తికి కటాంగా పన్నాగాలు?



వ్యోమగామి మేజర్ యూరీ గగారిన్ నవంబర్ 29 న ఢిల్లీకిరాగానే ప్రధాని (శ్రీ నెహ్రూ) బసకువెళ్ళాడు. గగారిన్ పక్కనే ఆయనభార్య వుంది.

కటాంగా రమ్మని ధాంట్‌కు ఆహ్వానం

కటాంగా హోంమంత్రి మునుంగో ప్రకటన: మేజర్ అజిత్‌సింగ్ ప్రాణాలతోనే ఉన్నసూచనలు

ఎలిజబెత్‌విల్, నవంబర్ 30

సమితి తాత్కాలిక ఉన్నత కార్యదర్శి యుథాంట్ కటాంగా వచ్చి అన్ని పరిస్థితులూ పరిశీలించుకొని స్థానిక సమస్యల శాంతియుత పరిష్కారానికి ప్రయత్నించడము మంచిదని కటాంగా హోం మంత్రి మునుంగో ఒక ప్రకటన చేశాడు. మా వాదన ఏమిటో వినకుండానే మమ్మల్ని ఆయన ఎలా నిరసించగలడు అని కూడా ఆతడు ప్రశ్నించాడు.

హామర్షెల్డును కూడా ఇదివరలో కటాంగాకు పోంబే ఆహ్వానించడమూ దాన్ని మన్నించి పోంబేతో చర్చలకై వెళ్లుతుండగా హామర్షెల్డు విమానము ప్రమాదానికి గురిచేయబడడమూ అందులో హామర్షెల్డు మరణించడమూ పాఠకులకు తెలిసిన విషయమే. ఇప్పుడు సమితి కార్యదర్శి యుథాంటును కటాంగా రావలసిందిగా మునుంగో ఆహ్వానిస్తున్నాడు. తాను అమెరికా వెళ్ళి అక్కడి ప్రజలకు కటాంగా దృక్పథాన్ని వివరించగలననీ అమెరికన్లు స్వాతంత్ర్యవాదులనీ కూడా మునుంగో అన్నాడు.

గుర్గా డ్రయివర్ హత్య క్రమశిక్షణ లేమివల్ల సంభవించినందుకు విచారము వెల్లడిస్తూ నేరస్తుల్ని చట్ట ప్రకారము శిక్షిస్తామన్నాడు.

సమితి అధికారులమీద దౌర్జన్యం జరపడము గుర్గా డ్రయివరును హత్య చేయడము మున్నగు సంఘటనలపై సమితిప్రతినిధి స్టూరేవిన్నర్ పోంబేకు తీవ్ర ఆక్షేపణ తెలిపి పోంబే ప్రభృతులు ప్రజల్ని రెచ్చగొడుతూ చేసిన ఉపన్యాసాలే యీ సంఘటనలకు ప్రోద్బలకారణాలని తెలిపాడు.

సమితి ప్రచారశాఖాధిపతి ఇవాన్ స్మిత్ నేడొక ప్రకటనచేస్తూ గుర్గా మేజర్ అజిత్‌సింగ్ కానరాలేదుగాని బ్రతికే ఉన్నాడని భావించేందుకు అవకాశాలు కలవన్నాడు న్యూయార్క్ నుండి సమితి కార్యదర్శి యుథాంట్ కటాంగా రాడీ సేనలనుండి స్మిత్‌ను కాపాడిన అమెరికా కాన్సుల్ హాఫాకర్‌కు అభినందనలు తెలుపుతూ కేబుల్ పంపాడు.

ఉత్తర కటాంగాలో కాంగో జాతీయ సేనకు, కటాంగా సేనకుమధ్య యుద్ధం జరుగుతున్న కాంగో లో ప్రాంతానికి అయుధాలతో ప్రయాణం కాబోతున్న ఒక కటాంగావిమానాన్ని నేడు సమితి సేనలు నిరోధించాయి.

లోకసభలో చర్చ

న్యూఢిల్లీ నవంబర్ 30: ఎలిజబెత్‌విల్ రాడీ సంఘటనలపై నేడు లోకసభలో సభ్యులు ఆందోళనను వ్యక్తంచేశారు.

కానరాకుండా ఉన్న మేజర్ అజిత్‌సింగ్ ప్రాణాలతో కటాంగా సేనల నిర్బంధంలోఉన్నట్లు సూచనలు తెలియాయని రక్షణమంత్రి శ్రీ కృష్ణ మీనన్ తెలిపారు. ఎలిజబెత్‌విల్ దురాగతాలపై ప్రతిపక్ష సభ్యులు తెచ్చిన వాయిదాతీర్మాన ప్రతిపాదన సందర్భంగా మాట్లాడుతూ శ్రీ మీనన్ కటాంగా హోంమంత్రి మునుంగో స్వయంగా అజిత్‌సింగ్‌ను వెదికి అప్పజెప్పేబాధ్యత తీసుకున్నట్లు కూడా చెప్పిందాయ. కాంగో అంతర్యుద్ధంలో భారతసేనలు చిక్కుబడి పోతున్నందున మన సేనల్ని ఉపసంహరించుకోవాలన్న ప్రాంతరంగా సూచనను శ్రీ నెహ్రూ తిరస్కరించి యిటీవలి భద్రతాసంఘ తీర్మానాన్ని అమలు పరుస్తూ సమితి దృఢమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తున్నదన్నారు.

స్పీకర్ శ్రీ అయ్యంగార్ పిమ్మట వాయిదా తీర్మానాలను త్రోసిపుచ్చారు.

తెలంగాణ లోకసభ సీట్ల నిర్ణయం ఇంకా జరగలేదట

ఇప్పటికి 180 అసెంబ్లీ, 37 లోకసభా స్థానాలపట్ల స్థిరీకరణ

న్యూఢిల్లీ, నవంబర్ 30

కేంద్రఎన్నికల సంఘం ఈవేళటి సమావేశంలోకూడా ఆంధ్ర జాబితాను పూర్తిగా స్థిరీకరించలేదు. తెలంగాణ జిల్లాలకు సంబంధించిన స్థానాలుమినహా ఆంధ్రప్రాంతపు 87లోకసభా స్థానాలకూ నిర్ణయాలుజరిగాయని నేడు తెలుపబడింది. ఇంతేకాక 180 అసెంబ్లీ స్థానాలకు కూడా నిర్ణయాలు జరిగాయట. ఆంధ్రజాబితా పూర్తి నిర్ణయం రేపు జరుగుతుందని రేపు రెండుసార్లు సి. ఇ. సి. సమావేశమౌతుందనీ తెలుస్తున్నది.

మూడవప్రణాళికలో విద్యుచ్ఛక్తిఉత్పత్తి

రాష్ట్రంలో రు.64.94 కోట్లమేరకు పథకాలు

హైదరాబాదు, నవం 30

రెండవ ప్రణాళికలో కన్నా మూడవ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి పథకాలకై రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువ మొత్తాన్ని కేటాయించింది. రెండవ ప్రణాళికలో ఈ పద్దుపై రు. 33.57 కోట్లు కేటాయించబడగా యిప్పుడు రు. 64.94 కోట్లు కేటాయింపబడినది.

రాష్ట్ర ప్రభుత్వం ఈ మూడవ ప్రణాళికాకాలంలో సీలేరు జల విద్యుచ్ఛక్తి కేంద్రాన్ని నెల్లూరు ధర్మల్ స్టేషన్‌ను నాగార్జున సాగర్ జలవిద్యుచ్ఛక్తి కేంద్రాన్ని కొత్తగూడెంలో విద్యుచ్ఛక్తి కేంద్రాన్ని చేపట్టుతుంది. ఇవికాక తుంగభద్ర డామ్ విద్యుచ్ఛక్తి పథకం వద్ద రామ్‌గుండం ధర్మల్ విద్యుచ్ఛక్తి స్టేషన్‌లోని ఎక్కువ యంత్రాలు అమర్చబడి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పెంచబడుతుంది.

ఇప్పుడు మన రాష్ట్రంలో తలకొక్కంటికి 15 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి గంటలు లభ్యంకాగా ఈ పథకాలు పూర్తిచేయబడిన 40 కిలోవాట్లగంటల విద్యుచ్ఛక్తి లభ్యం కాగలదు.

ఆంధ్ర ప్రదేశ్‌లో ఖనిజసంపద కావలసినంత ఉన్నా పారిశ్రామికాభివృద్ధి తీవ్రగతిన సాగడములేదు. దానికి ప్రధాన కారణం విద్యుచ్ఛక్తి కొరతేను.

ఆర్మూరు తాలూకా క్రీడల పోటీలు

(మూవి.)

నిజామాబాద్, నవం 30

ఆర్మూర్ తాలూకా క్రీడలపోటీలు ఈనెల 28 న జిల్లాపరిషత్ హైస్కూల్ గ్రౌండ్స్‌లో సమితి అధ్యక్షుడు శ్రీ గంగాధర్ చే ప్రారంభింపబడ్డాయి 29న జిల్లా కలెక్టర్ శ్రీ దిలీప్ సుఖ్‌రాం బహుమతులుపంచుతూ తాలూకా స్థాయిలో క్రీడలపోటీలు మొదటిసారి విజయవంతంగా నిర్వహించినందుకు అభినందించారు జిల్లా స్థాయిపోటీలు డిసెంబరు మొదటి వారంలో జరుగగలవు. ఈసమావేశానికి శ్రీ గంగాధరరావు అధ్యక్షతవహించారు.

బేసిక్ ట్రేనింగ్ స్కూలు లెక్చరర్ శ్రీ సూర్యనారాయణ స్వాగతవచనం సమర్పించారు సమాజంలో శైతన్యానికి క్రీడల ఆవశ్యకతను కాపిల్డార్ శ్రీ నారాయణ తెలిపారు.

ఈపోటీల నిర్వహణకై రాజా మన్మోహనరెడ్డి, శ్రీ టి మధుసూదన రెడ్డి శ్రద్ధతీసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ కార్యవర్గ అత్యవసర సమావేశం డిసెంబర్ 8వ తేదీ ఉదయం పది గంటలకు యూనియన్ కార్యాలయంలో జరుగుతుంది.

డయ్యూకు పోర్చుగల్ సైన్యం

అంజదేవ్‌వద్ద నౌకల మోహరింపు

బెంగుళూరు, నవంబర్ 30

అంజదేవ్ దీవివద్ద రెండు పోర్చుగీసు నౌకలు లంగరువేసి నిలుపబడడంకాక మరో రెండు నౌకలు ఆప్రాంతములో గస్తీ తిరుగుతున్నట్లు నేడు తాజా వార్తలందాయి. గోవానుండి 300 మంది సైనికులతో మరో నౌక డయ్యూకు పంపబడిందని కూడా తెలిసింది.

డయ్యూలో ఆందోళన జరుగగలదన్న అనుమానముతో యీ జాగ్రత్తలు గైకొనబడుతున్నాయట.

గోవా గవర్నర్ జనరల్ డిసెంబర్ 8న చర్చల నిమిత్తము లిస్బన్‌కు పోనున్నాడట.

నిన్న గోవాలోని పంజింవద్ద ఒక పోర్చుగీసు విమానము దిగింది. మామూలుగా విమానాలు మార్మగోవావద్ద దిగుతాయేగాని పంజింలో దిగే అలవాటు లేదు.

స్కిందియా వారి ప్రయాణికుల నౌక సరస్వతి నేడు అంజదేవ్ దీవి సరసగా ప్రయాణము చేయకుండా దూరముగా దీవిని చుట్టి సముద్రంలో ప్రయాణముచేసి బొంబాయి చేరింది. దీనితోడు నౌక "సరస్వతి" మీదనే అంజదేవ్‌నుండి ఇటీవల పోర్చుగీసు వారు కాల్పులు జరిపారు. అంజదేవ్ దీవికి భారత భూభాగానికి మధ్య కయ్యలో పోర్చుగీసు నౌకలున్నాయనీ ఈ ప్రాంతములోనే రెండు భారత నౌకాదళంవారి నౌకలు గస్తీ తిరుగుతున్నాయనీ కూడా 'సరస్వతి' ప్రయాణీకులు తెలిపారు.

ఆర్థిక, న్యాయశాఖల మంత్రి శ్రీ కానుబ్రహ్మానందరెడ్డి డిసెంబరు 8వ తేదీన ఉదయం 7 గంటలకు బయలుదేరి నిజామాబాదు జిల్లా ఆర్మూర్ తాలూకాలోని మొర్తాడ వెళ్తారు. చౌటపల్లి, భీమగల్‌లను కూడా సందర్శించి అదే రోజు రాత్రి 9.30 గంటలకు రాజధానికి చేరుకుంటారు.

ఈ రాకెట్‌లోని చింపాంజీ తిరిగి భూమికిచేరేముందు 8 సార్లు భూమిని ప్రదక్షిణించాల్సి ఉంది. గగారిన్, టిటోవ్‌ల విజయాలకుఅనుగుణముగా అమెరికా కూడా వ్యోమగామిని పంపగలదో లేదో యీ చింపాంజీ ప్రయోగాన్నిబట్టి అమెరికా తేల్చుతుంది

ఈ ప్రయోగం విజయవంతమై తన్నర గంటల తర్వాత 150 మైళ్ళ ఎత్తున గంటకు 17500 మైళ్ళ వేగంతో తిరిగేరాకెట్ మందసంభూమికిచేరింది: అది అట్లాంటిక్ సముద్రంలోపడింది. నిద్రగా ఉన్న పాలిశాస్టర్ చాన్నితీసి ఓడమీదికిచేర్చింది. చింపాంజీతనవ్యోమ యాత్రలో ఏమేమిచేయాలో శిక్షణ ఇచ్చారు. ఆ పనులనది నిర్వహించక పోతే జ్ఞాపకం చేయడానికా అన్నట్లు దానికాలికి ఎలక్ట్రిక్ షాక్ తగిలే ఏర్పాటు చేశారు

ఇదివరకు అనేకసార్లు సాంకేతికారణాలవల్ల యీ ప్రయోగం వాయిదా వేయవలసి వచ్చింది.

అమెరికా ప్రయోగం

చింపాంజీ అంతరిక్ష యాత్రవిజయవంతమైన

కేప్ కెనవరాల్, నవంబర్ 30

ఈనోస్ అను తన్నర సంవత్సరాల మగచింపాంజీతో నిన్న అమెరికా ఒకఅట్లాస్ రాకెట్‌ను అంతరిక్షంలోకి వదిలింది. చింపాంజీ తిరిగి సురక్షితంగా భూమికి చేరింది.

సాధుజీ దీక్షపట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం

మద్యనిషేధానికై ప్రాంతీయసంఘం ఒత్తిడితేవాలని ప్రముఖుల ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 30

తెలంగాణా ప్రాంతీయ సంఘము తక్షణమే సమావేశమై రాష్ట్రప్రభుత్వంమద్యనిషేధ విషయములో చర్య తీసుకొనేట్లుచేసి ప్రస్తుతము ఆమరణదీక్షనహించిన శ్రీసాధునుబ్రహ్మానందం ప్రాణాలను కాపాడాలని పండిత్ నరేందర్‌జీ నేడు ఒక విజ్ఞప్తి చేశారు.

(మరికొన్ని వార్తలు రెండవ పేజీలో-సం.)

సాధుజీ గత 8 రోజుల నుండి కోటగిరిలో దీక్షను సాగిస్తున్నారు. ఇచటి కందిన వర్తమాన ప్రకారము ఆయన పరిస్థితి దిగజారిపోయిందని తెలియుచున్నది. కేంద్ర ప్రభుత్వము మద్యనిషేధమువల్ల వచ్చు నష్టములో సగము భరించుటకు సిద్ధముగా నున్నపుడు దాని నమలు పరచకుండా ప్రముఖ సర్వోదయ నాయకుడు ప్రాణాంకితానికి పూనుకున్నా రాష్ట్రప్రభుత్వము యెరుగనట్లుండుటమిక్కిలి విచారణీయాంశము. రాజ్యాంగములో కూడా మద్యనిషేధము జరుపాలని వున్నప్పుడు రాష్ట్రప్రభుత్వము యెందుకు వెనకాడాలి" అని నరేంద్రజీ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామోద్యోగ పరిశ్రమల సంఘ ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. రాధాకృష్ణ ఈమధ్యే కోటగిరిని దర్శించి వచ్చి సాధుజీ పరిస్థితి దిగజారిపోవుచున్నదని కనుక ప్రభుత్వం సత్వరమే మద్యనిషేధాన్ని అమలుజరిపి అయన ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తిచేశారు.

1961 లో రైల్వేల ఆదాయం 244 కోట్లు

లోకసభలో ఉపమంత్రి వివరణ

న్యూఢిల్లీ, నవం 30

1961 ఏప్రిల్ 1 టి నుంచి 1961 సెప్టెంబరు 30 వరకూ భారతరైల్వేల మొత్తం ఆదాయం రు.248.98కోట్లు, క్రిందటిసంవత్సరం అదేకాలంలో ఆదాయం రు.217.11 కోట్లు.ప్రయోజకుల సంఖ్య, చిన్న సరుకుల రవాణా కేవుపై సర్‌ఛార్జీ 1961ఏప్రిల్ 1టవ తేదీనుంచి నూటికి 10 వంతులు నుంచి 20 వంతులకు పెరగడం, బొగ్గు రవాణా రేట్లు 8869 కిలోమీటర్లు దాటితే పెరగడంవల్ల ఆదనపు ఆదాయంవచ్చింది. రైలు ప్రయాణ ఛార్జీలపై పన్ను 1961 ఏప్రిల్ 1 టవ తేదీ నుంచి రైలుఛార్జీలలో కలిపివేయడం కొంతకారణం, రైల్వేల ఆదాయపు లెక్కలు ఒకపూర్తిరేలకు తయారవుతున్నాయి,

కేంద్రరైల్వే ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి, నిన్న లోకసభలో శ్రీ మతి ఇలాపాల్ చౌదరి అడిగినప్రశ్నకు యిచ్చినలిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని తెలియజేశారు

1960-61 లో భారత రైల్వేలలో రైలుమార్గానికిపైన, క్రింబామొత్తం 16 వంతెనలు నిర్మించారు. మరో 17 వంతెనలు నిర్మాణంలో ఉన్నాయి, దేశంలోని అనేక రాష్ట్రప్రభుత్వాలు ఇంతవరకు మొత్తం 216 పథకాలు సిఫార్సుచేశాయి.

తారాసింగ్ దీక్షావిరమణ తప్పిదమేనని నిర్ణయం

సంత్ ఫతేసింగ్‌కు ఇతరులకు గూడా 'పంజ్ పియారా'చే శిక్షల విధింపు

అమృతసర్, నవంబర్ 30

పంజాబీ సూబా సాధనకై మాస్టర్ తారాసింగు ఆమరణ నిరశనదీక్షను బూని ఆ ఆశయం సాధింపబడకుండానే దీక్షను విరమించడం సంత్ ఫతేసింగు తదితరులు ఆ దీక్షా విరమణకు సలహా ఇవ్వడం తప్పిదమేనని సిక్కుల ఉన్నతాధికార మతపర్గం పంజ్ పియారా నిర్ణయించింది.

ఈతీర్పు అకల్ తఖ్తుకుండి వినిపించబడింది. పదివేలమంది సిక్కుజనసమూహము యీతీర్పు వినిపిస్తుండగా తిలకించింది. మాస్టర్ తారాసింగ్ అకాలీదళ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఫతేసింగ్ అకాలీదళ్ వర్కింగుకమిటి పలువురునభ్యులు అకాలీదళ నాయకులు దీనికి హాజరయినారు.

తారాసింగ్ దీక్షావిరమణకు సంత్ ఫతేసింగ్ అకాలీదళ్ కార్యవర్గపు 8 మంది సభ్యులు అనుమతించి ఉండిరి. అకల్ తఖ్తు ప్రధానపూజారి అచ్చర్ సింగ్ ఈదిగువవిధముల వినిపించాడు.

మాస్టర్ తారాసింగ్ అకల్ తఖ్తు ఎదుట గ్రంథసాహెబ్‌ను ఒక నూరు నిర్విరామంగా చదువాలి. అతనురోజు చేసే ప్రార్థనలుగాక ఒక నెల రోజులు జప్‌జిసాహెబ్‌ను చదవాలి. రు 125 ఖరీదుచేసే కారాప్రసాద్ (హల్వా)ను సమర్పించాలి. ఐదురోజుల వరకు ఏదయినా గురుద్వారా వద్దకు వచ్చే సమూహపు పాదరక్షల శుభ్రము చేయాలి, అన్నసత్రంలో ఐదురోజుల వరకు పాత్రలశుభ్రముచేయాలి.

సంత్ ఫతేసింగ్‌కు ఇతర కార్యవర్గ సభ్యులకుగూడా ఇదే రకము శిక్షలు కొంత తేలిక మోతాదులో వేయబడినవి.

గురుద్వార ప్రబంధక కమిటీ అధ్యక్షుడుగా తిరిగి తారాసింగ్

నేడిక్కడ జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశములో శిరోమణి గురుద్వార ప్రబంధక కమిటీ అధ్యక్షుడుగా తిరిగి మాస్టర్ తారాసింగు ప్రకటిస్తముగా ఎన్నికయ్యాడు.

జాతీయసమైక్యతా సంఘ సభ్యులు

మూడురోజుల పర్యటనకై నగరానికి ఆగమనం

హైదరాబాదు, నవం 30

జాతీయ సమైక్యతా సంఘ సభ్యులు ఆంధ్ర ప్రదేశ్ రాజధానిని మూడు రోజుల పాటు దర్శించేందుకయి నేడిచటికి వచ్చారు.

ఈ సంఘ నాయకులు డా॥ సంపూర్ణానంద్ విలేఖరులతో మాట్లాడుతూ దేశములో జాతీయ సమైక్యతా సాధనకు విద్యయెంతవరకు సహాయపడగలదో సూచించవలసిందిగా ప్రభుత్వం సంఘాన్ని కోరిందని తెలిపారు.

"సంఘ సభ్యులు మొట్టమొదట ఆంధ్రప్రదేశ్‌ను దర్శిస్తున్నారు. ఇచటయున్న మూడు రోజుల్లో సంఘ సభ్యులు ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ కార్యదర్శి, విద్యాశాఖ డైరెక్టర్, యితర విద్యావేత్తలతో సంప్రదింపులు జరుపుతారు" అని డా॥ సంపూర్ణానంద్ చెప్పారు.

విద్యా సంస్థలలో బోధనాభాష, పాఠపుస్తకాలు, పాఠ్యప్రణాళిక, తదితర విషయాలనుగూర్చి జాతీయ సమైక్యతాసంఘము విచారణ జరుపుతుందని ఆయన వివరించారు.

కొంత కాలము క్రితం సమైక్యతా సంఘము జారీచేసినప్రశ్నావళికి విద్యా సంస్థలనుండి, విద్యావేత్తలనుండి పెక్కు సమాధానాలు వచ్చాయని డాక్టరు సంపూర్ణానంద్ తెలిపారు.

వచ్చేజూన్ మాసాంతానికి సంఘం తన పనిని పూర్తిచేసి ప్రభుత్వానికి నివేదిక నందజేస్తుందని, డిసెంబర్ 22 వరకు దక్షిణ రాష్ట్రాలగు ఆంధ్ర, మదరాస్, మైసూర్, కేరళ రాష్ట్రాల పర్యటన పూర్తి కాగలదని ఆశింపబడుచున్నదని ఆయన చెప్పారు.

సమైక్యతా సంఘ సభ్యులు డిసెంబర్ 8 న ఇచటినుండి బెంగుళూరుకు వెళ్ళి ఆతరువాత మదరాసు, కేరళ రాష్ట్రాలకు వెళ్తారట.

అసెంబ్లీచుట్టూ నిషేధాజ్ఞలు

హైదరాబాద్, నవం 30

పబ్లిక్‌గార్డెన్స్‌లోని ఆంధ్రప్రదేశ్ శాసనసభా భవనానికి చుట్టూరా అర మైలులోపుగా నిషేధాజ్ఞల్ని విధిస్తూ హైదరాబాదు, సికింద్రాబాదు నగరాల పోలీసు కమీషనరు ఉత్తర్వులు జారీచేశారు డిసెంబరు 1 వ తేదీ లగాయతు 2 వ తేదీ అర్ధరాత్రివరకు యీఉత్తర్వులు అమల్లో వుంటాయి.

విజయనగర్ కాలనీలోని విద్యార్థులకై బస్సుసౌకర్యం విస్తరణ

హైదరాబాద్, నవంబరు 30

విజయనగర్ కాలనీలో ఉంటూ నారాయణగూడాలోని జాతీయ కళాశాలకు హైస్కూలు మహిళాకళాశాలల్లోచదివే బాలికల సౌకర్యార్థం విజయనగర్ కాలనీ నుండి నారాయణ్ గుడా, ఆబిడ్స్ మీదుగా సజాంకాలేజీవరకునడిచేబస్సు రూటు ఎ.ఎల్.ఏ క్వార్టర్స్‌మీదుగా వై.ఎం.సి.ఏ వరకు పొడిగించబడింది. ఈబస్సు, ఉదయం 9-45 లకు విజయనగర్ లోను సాయంత్రం 4-10 లకు (శనివారం 1-10 లకు) వై.ఎం.సి.ఏ నుండి బయలుదేరుతుంది.

LOANS

WE LEND TO THOSE WHO SAVE

UNIQUE LOAN CORPORATION PRIVATE LTD.

Leading thrift fund organisation grants loans from Rs. 300/- to Rs. 10,000/- on co operative basis to shop-keepers, traders & employed persons on personal security. Long term repayment by easy monthly instalments.

for details call or write to:-

H.O. BOMBAY UNIQUE LOAN CORPORATION PVT. LTD.

B. Shankarlal Building, Abid Road, Hyderabad-A.P.

ఉస్మానియా గ్రాడ్యుయేట్సు అసోసియేషన్

రాఫిల్

రూ పాయి టిక్కెట్టు కొని

ఉస్మానియా యూనివర్సిటీ ఎండోమెంట్ ఫండ్‌కు

సహాయపడండి

రు. 25,000; రు. 10,000; రు. 5,000. మరియు 185 నగదు బహుమతులు.

టిక్కెట్లు లభించు ప్రదేశములు:- ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, ఉస్మానియా యూనివర్సిటీ మరియు ఇతర కళాశాలలు.

దిగుమతి అయినవి
జైంట్ టైర్లు
సైజు:
780×20×10 PLY
825×20×12 PLY
డీలర్లు, కొనుగోలుదార్లకు మాత్రమే తగ్గింపు ధరలు
సంప్రదించండి:
GENERAL INDUSTRIAL STORES SUPPLY Co., PRIVATE LTD.,
Readymoney Mansion, 43, Veer Nariman Road, BOMBAY-1.

నేడు 3-30 నుండి
ప్రకాశ్ - (మంగళ్ హాట్) హైదరాబాద్
ఎ. జి. ఫిల్మ్స్:
ఓపెరాహౌస్

తా: సరోజాదేవి, అజిత్, కె. ఎన్. సింగ్, మారుతి, లలితాపావర్.
నిర్మాత:- ఎ. ఎ. నడీడ్‌వాల.
దర్శకత్వం:- పి. ఎల్. సంతోషి:
సంగీతం: చిత్రగుప్త
6 వ సంయుక్త వారం
ప్రకాశ్ హైదరాబాద్ లిబర్టీ హైదరాబాద్
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.
సుధా పిక్చర్స్ విడుదల.

2 వ వారము
ఉత్తమ సంగీతమయ చిత్రం
కె. ఎస్. మిల్స్:
ఝుమ్రూ

తా: మధుబాల, కిషోర్ కుమార్, చంచల్, జయంత్, లలితాపావర్, సజ్జన్, అనూప్ కుమార్
దర్శకత్వం శంకర్ ముఖర్జీ సంగీతం కిషోర్ కుమార్
ప్రభాత్ - హైదరాబాద్
నేడు 3 ఆటలు:-15, 6-30, 9-30.
—విజయ విడుదల.

డిశంబర్ 1, 2, 3 తేదీలు
ఉ॥ 11-0 గం॥
ప్రత్యేక ఆట:
ఇలవేల్పు
(తెలుగు)
కొత్తప్రింటు
తా॥ నాగేశ్వరావు. అంజలి, రేలంగి.
బసంత్ - శాంతిగూడ, హైదరాబాద్

ప్లవ సం॥ కార్తిక బ॥ నవమి
రా 3-36 పూ ఫ వ 12-31
రా వ 8-32 మొ; 10-19 వంకు
(శాలివాహన శకము: 10-9-1883)
1-12-1961 శుక్రవారము

"శ్రీయును భూతియు లక్ష్మియు నా యభిధానము లుమీరు నన్నె ఱుఁగమి పెద్దే యిఁద యెజ్జగంబుల నేయుగములయందు నెఱుఁగ రెవ్వరు ననినన్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్. నెం. 35280
1 డిసెంబర్ 1961
శుక్రవారము

ప్రపంచంలోని వలస ప్రాంతాలు

—(o)—

నేటి ప్రపంచంలో ఉద్రిక్తతలకు సంక్షుభితస్థితికి ప్రధానముగా పేర్కొన వలసిన మూల కారణాలు రెండే రెండు. ఒకటి అగ్రరాజ్యాల మధ్య పరస్పరం గల అనుమాన విద్వేషాలు, రెండవది ప్రపంచంలో వివిధ ప్రాంతాలందుగల వలసలు.

వలస విధానం, పరపీడన అనేవి కొనపాగుతున్నంత కాలం ప్రపంచశాంతి, సంక్షేమం కల్ల. నేడు వలసలు ముఖ్యంగా ఆఫ్రికా, ఆసియా ఖండాలలోనే ఉన్నాయి. వలసలలో జరిగే హింసా కాండకు అంగోలా, అల్జీరియాలాంటి దేశాలు ప్రబల నిదర్శనాలు. జాతిస బంధనాల నుండి విముక్తికి వలసదేశాల ప్రజలు ఎంతగానో రక్తం చిమ్ముతున్నా వారికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లభించడం లేదు. సామ్రాజ్యవాద రాజ్యాలు ఈ వలసలను తమ ఇనుప పిడికిళ్ళ నుండి వదల దలవడంలేదు.

ఐక్యరాజ్యసమితి, జనరల్ అసెంబ్లీ సమావేశం లోగడ సమావేశమైనప్పుడు గూడా వలసలకై ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈతడవగూడా జనరల్ అసెంబ్లీ మూడు వారాలపాటు వలసదేశాల పరిస్థితుల్ని చర్చించింది. ఐక్యరాజ్యసమితి సభ్యత్వ దేశాల సంఖ్య పెరిగి ఆసియా, ఆఫ్రికా రాజ్యాలకు ప్రాబల్యం లభిస్తున్నందున వలసల నిర్మూలన అణ్వాయుధాల నిషేధం లాంటి ప్రధానసమస్యలపై చర్చ జరిపి తీర్మానాల చేయడానికి సత్వర చర్యల తీసుకొనడానికి ఈ ప్రపంచ సంస్థద్వారా కృషి చేయడానికి తగు ఆస్కారం లభిస్తున్నది.

వలస దేశాలకు స్వాతంత్ర్యం ఇచ్చే విషయమై గత సంవత్సరం సమితి జనరల్ అసెంబ్లీచేసిన ప్రకటనను తక్షణం అమలు జరుపాలన్న ఆసియా, ఆఫ్రికా రాజ్యాల తీర్మానం ఓటుకుపెట్టబడ్డప్పుడు బ్రిటన్, ఫ్రాన్సు, దక్షిణాఫ్రికా, స్పెయిన్ లాంటి దేశాలు తటస్థంగా ఉండడం, పోర్చుగల్ అసలు ఓటింగ్‌లోనే పాల్గొనకపోవడం గమనింపదగిన అంశం. ఈరాజ్యాలు తటస్థంగా వ్యవహరించడం ద్వారాసామ్రాజ్యవాదాన్ని బలపరచడమేకాక పరోక్షంగా కమ్యూనిజం విస్తరణకు తోడ్పడుతున్నాయనే చెప్పాలి.

పాశ్చాత్యరాజ్యాల సామ్రాజ్యవాద తత్వాన్ని వలస విధానాన్ని ఆసియా, ఆఫ్రికాప్రజలు ద్వేషిస్తున్నట్లే కమ్యూనిజానికి గూడా అనుకూలురు కారు. కాని వలసదేశాలప్రజల విముక్తి సమస్య వచ్చినప్పుడల్లా దానిని ఊతగ దీసుకొని రష్యా తన ప్రాబల్యాన్ని పెంచుకోవడానికి వలసదేశాల ప్రజల సానుభూతిని సంపాదించుకోవడానికి అవకాశం లభిస్తున్నది.

ప్రపంచంతీ ప్రగతిని మారుతూ ఉన్నా ఇంకా మూర్తీభవించిన సామ్రాజ్యవాదానికి ఫ్రాన్సు, పోర్చుగల్ దేశాలు చిహ్నంగా నిలచే ఉన్నాయి. ఇవి తమ వలసదేశాలలో జాతీయవాదుల అణచివేస్తూ తీవ్రమైన హింసలకు గురిచేస్తున్నాయి. వీనికిబ్రిటన్‌లాంటి దేశాలు నాటోకూటమి మద్దతు కలదు. అందువల్ల ప్రపంచ బహుజనాభిప్రాయాన్ని నిర్లక్ష్యంచేసి గూడా ఇవి తమ వలసతత్వాన్ని కొనసాగించుతున్నాయి. ప్రపంచ శాంతి పరిపోషణకు ఉద్రిక్తతల నివారణకు వలసదేశాల సమస్య నేడు ప్రధానమైన అడ్డంకిగా ఉన్నది. సమితిద్వారాఅంగోలా, అల్జీరియా, పశ్చిమ ఇరియన్, గోవావంటి వలసల విముక్తికి గట్టికృషి జరిగిననే శాంతిశక్తులు బలపడి ప్రపంచంలో సుఖసంతోషాలు పెంపొందగలవు.

—...

జంట నగరాలలో బస్సు సౌకర్యాలు

జంటనగరాలలో ఆర్.టి.సి. బస్సు సౌకర్యాలు ప్రజావసరములకు ఏమాత్రము చాలినంతగా లేవని వివిధ స్టేజీలవద్ద బస్సుల కొరకై గంటలకొలది సమయము వృథా చేయవలసి వస్తున్నదన్న విషయము ప్రతి ఒకనికి అనుభవైకవేద్యమే.

ఏప్రిల్ 1962 వరకు ప్రయాణీకులనుండి ఫిర్యాదులకు ఏమాత్రం ఆస్కారం లేకుండా జంటనగరాలలో బస్సు సౌకర్యాలు విస్తరింపబడగలవన్న వార్త ఆహ్వానింపదగినది. ఆర్.టి.సి. వారు రోజుకు 150 బస్సుల నడపుతున్నా ప్రయాణీకుల రద్దీ ఏమాత్రం తగ్గలేదు, ఈమధ్య డబుల్ డెకర్లలో సీట్లవరకే పరిమితమైనంతగా ప్రయాణీకుల ఎక్కించుకొనుటకు నిబంధన చేయడంవల్ల పరిస్థితి మరింత అసౌకర్యముగా తయారయినది.

ఆర్.సి.డి. వారు క్రొత్త రూట్లను చేపట్టి ఇతర జిల్లాలకు తమ సర్వీసుల విస్తరించేముందు జంటనగరాలలోను, తెలంగాణా జిల్లాలలో నిర్వహింపబడుతున్న రూట్లలోను బస్సు సౌకర్యముల అభివృద్ధిపరచుట అవసరము. క్రొత్తరూట్లను చేపట్టడంతో పాటు పాత రూట్ల నిర్లక్ష్యం చేయడం జరుగరాదు. మధ్యలో తడవతడవకు చెడిపోయి ప్రయాణీకులకు అసౌకర్యము కల్గించునట్టి పాతబస్సుల తీసివేసి సమర్థతను పెంచవలెను. కేరళనుండి కొనబోయే పది డబుల్ డెక్కర్లతోపాటు మరికొన్ని సింగల్ డెక్కర్లగూడా జంటనగరాలలో ప్రవేశపెట్టిన ప్రస్తుతంగల ప్రయాణీకుల రద్దీ కొంత తగ్గగలదని భావించవచ్చును.

—

గుంటూరు వైద్య కళాశాల

హైద్రాబాద్, నవం 30

గుంటూరు వైద్య కళాశాలలో బీదవిద్యార్థులకు ఒకరికి స్కాలర్‌షిప్ ఇవ్వడానికయి గూడూరు నివాసి గోగినేని వెంకటసుబ్బయ్య నాయుడు. 2వేల విలాలమిచ్చారు. ఈ డబ్బుపై వచ్చే వడ్డీ స్కాలర్‌షిప్ క్రింద ఇవ్వబడుతుంది.

ఉస్మానియా బి.ఇ. పరీక్షా ఫలితాలు

హైద్రాబాద్, నవం 30

1961 సెప్టెంబర్‌లో జరిగిన ఉస్మానియా బి. ఇ. ఒకటవ, రెండవ, మూడవ, నాల్గవ పరీక్షా ఫలితాలు (సివిల్ ఎలక్ట్రికల్ మెకానికల్ మైనింగ్ టెలికమ్యూనికేషన్) ఇచ్చట ఇవ్వబడుతున్నవి:

బి. ఇ. 1

ప్యాసయినవారు: 1 5 6 7 9 10 14 16 20 26 30 31 33 44 49 50 54 56 58 60 62 63 65 66 68 70 71 74 75 77 83 85 86 175 176 177 180 183 186 187 188 189 191 193 198 203 205 206 207 210 211 214 216 217 219 220 221 222 223 224 225 227 230 232 503.

కంప్లీటు చేసుకున్నవారు: 89 91 92 93 95 96 97 98 99 100 101 102 104 105 106 107 108 110 111 112 113 114 116 117 119 121 122 123 124 125 126 127 128 129 130 131 132 133 134 135 136 137 138 139 140 142 143 144 145 147 148 149 150 151 152 153 154 155 156 157 158 159 160 161 162 163 164 166 168 169 170 171 172 173 174 233 234 235 236 237 238 239 240 241 242 243 244 246 247 248 249 250 251 252 253 254 255 256 257 258 259 260 261 262 263 264 265 266 267 268 269 270 272 273 274 276 277 278 279

ఒక సబ్జెక్టులో మాత్రమే తప్పినవారు. 196 204 8 82 53 3 35 179 192 12 209 212 213 13 15 25 37 46 47 61 80 194 197 199 208 215 218 231.

బి. ఇ. 2 (న్యూ)

ప్యాసయినవారు: 283 285 288 289 291 292 293 294 295 299 300 307 312 320 322 327 329 330 331.

కంప్లీటు చేసుకున్నవారు: 344 346 347 348 349 350 351 352 353 354 355 356 358 359 360 361 362 363 364 365 367 368 369 371 372 373 375 376 377 378 379 380 381 382 383 384 385 386 387 388 389 390 391 392.

ఒక సబ్జెక్టులో మాత్రమే తప్పినవారు: 290 297 303 308 335 298 301 311 337 305 313 314 315 316 323 326 339 342

బి. ఇ. 3 (సివిల్) ఓల్డు

ప్యాసయిన వారు: 395.

కంప్లీటు చేసుకున్నవారు: 396 397 398 399 400 401.

ఒక సబ్జెక్టులో తప్పిపోయిన వారు: 394

బి. ఇ. (ఎలక్ట్రికల్) ఓల్డు

ప్యాసయిన వారు: 404.

కొన్ని సబ్జెక్టుల్లో మాత్రమే తప్పిన వారు. 402.

ఒక్క సబ్జెక్టులో మాత్రమే తప్పిన వారు. 405.

బి. ఇ. 2 (మెకానికల్) ఓల్డు

ప్యాసయిన వారు: 407.

కంప్లీటు చేసుకున్న వారు: 410.

బి. ఇ. 2 (మైనింగ్)

కంప్లీటు చేసుకున్నవారు; 419.

కొన్ని సబ్జెక్టుల్లో తప్పినవారు: 415 416.

బి. ఇ. 3 (సివిల్) న్యూ లో ఎవరూ ప్యాస్ కాలేదు.

బి. ఇ. 3 (ఎలక్ట్రికల్) న్యూ

ప్యాసయిన వారు: 422 428 429 430 439.

కంప్లీటు చేసుకున్న వారు: 432.

బి. ఇ. 3 (మెకానికల్) న్యూ

ప్యాసయిన వారు: 436 437 442.

కంప్లీటు చేసుకున్నవారు: 445 446 447.

ఒక్కసబ్జెక్టులో తప్పినవారు: 440. 441.

బి. ఇ. 3 (టెలికమ్యూనికేషన్)

ప్యాసయినవారు: 449

కంప్లీటు చేసుకున్నవారు: 451.

బి. ఇ. 3 (సివిల్) ఓల్డు

రెండవ తరగతిలో ప్యాసయిన వారు: 452 455 457 458 460 461 464 465 466 469 470 472 473 474 475 476 477. 453 456 462 467. 468 471.

ఒక్క సబ్జెక్టులో తప్పినవారు:

బి. ఇ. 3 (ఎలక్ట్రికల్) ఓల్డు

రెండవ తరగతిలో ప్యాసయిన వారు: 479 480 481 482 485 486 487 488.

ఒక్కసబ్జెక్టులో తప్పినవారు: 478. 483.

బి. ఇ. 3 (మెకానికల్) ఓల్డు

రెండవ తరగతిలో ప్యాసయిన వారు: 492 493 494 495 496 498 499 500.

ఒక్కసబ్జెక్టులో తప్పినవారు: 490.

బి. ఇ. 4 (మైనింగు)

మొదటి డివిజన్‌లో ప్యాసయిన వారు: 502.

(బి. ఎస్సి. నర్సింగు 1వ పరీక్ష)

కంప్లీటుచేసుకున్నవారు 1 అండ్ 2.

బి. ఎస్సి. (నర్సింగు) 2వ పరీక్ష

కంప్లీటు చేసుకొన్నవారు 3.

—

మద్యపాన దురభ్యాసం

వదలుకోవడానికి ఐదుగ్రామాల ప్రజల దీక్ష

నాసిక్, నవంబర్ 30

ఇగత్‌పురి తాలూకాలోని కురుంగ్‌వాడి, జమ్ముంధా, గోవింద, కాలోషి, వాకి గ్రామాల ప్రజలు నిన్న ఇగత్‌పురిలో జరిగినసభలో త్రాగుడు దురభ్యాసాన్ని వదలడానికి ప్రతిజ్ఞచేశారు. వీరు దీక్షబూనిన సమావేశానికి ప్రాంతీయ అధికారి అధ్యక్షత వహించారు.

—

తెలంగాణాకు మద్యనిషేధాన్ని వర్తింపజేయాలి

సాధు సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి

హైద్రాబాద్, నవంబర్ 30

మద్యనిషేధాన్ని తెలంగాణా ప్రాంతానికి వర్తింపజేయుటలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అశ్రద్ధగా నున్నదని కేంద్ర మద్యనిషేధ సంఘ సభ్యులు శ్రీ యు. కేశవరావు ఆరోపించారు.

అన్ని రాష్ట్రప్రభుత్వాలు తృతీయ ప్రణాళికాకాలములో సంపూర్ణ మద్యనిషేధాన్ని సాధించుటకు దశలవారీ కార్యక్రమాలను రూపొందించాలని కేంద్ర మద్యనిషేధ సంఘము విజ్ఞప్తి పత్రాల నంపిందని, ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి అందాల్సిన చివరి గడువు నవంబర్ 30 అ॰, ఆంధ్రకు అట్టి విజ్ఞాపన రాలేదనుట సత్యము కాదని ఆయన తెలిపారు.

సాధు సుబ్రహ్మణ్యం ఆమరణ దీక్షపై ఆయన ఒక ప్రకటనచేస్తూ తెలంగాణాకు మద్యనిషేధాన్ని వర్తింపజేసి వారిని కాపాడాలని కోరారు.

—

రష్యా అణ్వాస్త్ర పరీక్షల పట్ల ఆక్షేపణ

భారత ప్రభుత్వం తెలుపలేదని నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, నవం 30

రష్యా యీమధ్యజరిపిన అణ్వాస్త్ర పాటవ పరీక్షలవల్ల భారత దేశంపై వాతావరణంలో రేడియో ధార్మిక శక్తి పెరుగుతుందని భారతప్రభుత్వం రష్యాకు ఆక్షేపణ లేవీ తెలుపలేదని ప్రధాని శ్రీనెహ్రూ నేడు రాజ్యసభలో తెలిపారు.

ప్రజలుమాత్రం తమనిరసన తెలియజేశారని ఆయన అన్నారు. అంతకు ముందు శ్రీమతిలక్ష్మీమీనన్ కలకత్తా తదితరచోట్ల అధికమైన రేడియో ధార్మికశక్తివల్ల ప్రజారోగ్యానికి హానికరమైనంత స్థాయిని చేరుకోలేదని వెల్లడించింది.

రష్యా, అమెరికాలు వాతావరణం భూగర్భంలో ప్రయోగాలు జరిపాయి. కలకత్తాపైని అణుధూళి అమెరికా ప్రయోగాలది కాదు అని ఆమె చెప్పింది.

ఆక్షేపణ లెందుకు తెలుపలేదని ప్రశ్నించగా అణ్వస్త్ర ప్రయోగాల పట్ల భారతదేశం సదా ఆక్షేపణ తెలుపుచేయున్నదని శ్రీమతి మీనన్ సమాధాన మిచ్చింది.

...—

ఢిల్లీఫ్లయింగ్ క్లబ్

న్యూఢిల్లీ, నవం 30

మేజర్ యూరీగగారిన్ ఢిల్లీఫ్లయింగ్‌క్లబ్‌లో నేటిఉదయంగంటసేపు గడిపారు. సివిల్ ఎవియేషన్ డిపార్టుమెంట్ టెక్నికల్ సెంటర్ వారు నిర్మించిన తొలి గ్లయిడర్ రోహిణికి తమరాకను పురస్కరించుకొని గగారిన్, మైత్రి అనే పేరుపెట్టారు. క్లబ్ కార్యదర్శి డి.గుప్తా తొలుత గగారిన్‌ను ఆహ్వానించాడు. గగారిన్‌కు ఈగ్లయిడర్ సమోనాటికటి విహారకరింపబడింది.

పోర్చుగీసు శక్తి నెదుర్కొనుటకు తగుచర్యలు

భారత ప్రభుత్వం తీసుకుంటుందని లోకసభలో ప్రధాని హామీ

న్యూఢిల్లీ, నవం 30

గోవాలోను, దాని పరిసరాలలోను పోర్చుగీసు సైనికశక్తిని ఎదుర్కొనేందుకై భారత ప్రభుత్వం తగిన చర్యలను తీసుకుంటుందని ప్రధానమంత్రి శ్రీనెహ్రూ నేడు లోకసభలో హామీ యిచ్చారు.

పోర్చుగీసు సైనికులు, సైనికదళాలు పోర్చుగీసుసరిహద్దుపై తిరుగుచుండుట గోవా, మజాలీలకు పోర్చుగీసు సైనికులను చేరవేయుట, పాంతిమ్‌లో పోర్చుగీసు విమానదళాన్ని దింపుట, కార్వార్ సమీపాన పోర్చుగీసు నౌకలు అగుపించుటనుగూర్చి ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన పెక్కు వినామ తీర్మానాలపై శ్రీ నెహ్రూ మాట్లాడుచు గోవా, దాని పరిసర ప్రాంతాల్లో పోర్చుగీసులు తమ సైనిక బలాన్ని అధికంచేసుకున్నట్లు ప్రభుత్వమునకు సమాచార మందిందని, కొంత సైన్యాన్ని భారత సరిహద్దు సమీపంలోను ఇతర స్థలాల్లోను వుంచిందని తెలిపారు.

"సమయమొచ్చిన సైనికచర్య కైనా సిద్ధమేనని శ్రీ నెహ్రూ చేసిన ప్రకటనపై పోర్చుగీసులు సైన్యాన్ని బలపరచుకుంటున్నారా?" అని శ్రీ హేంకారువా ప్రశ్నించగా యెప్పటి నుండి వారు సైన్యాన్ని శక్తిమంతమొనర్చుకుంటున్నారో తెలియదుగాని తన ప్రకటనగూడ కొంతప్రభావాన్ని కలిగించి వుంటుందని శ్రీ నెహ్రూ చెప్పారు. పోర్చుగీసు సైన్యము పెంపును గూర్చి అధికవివరాలను తెలియజేయాల్సిందిగా శ్రీ కారువాల్హోరగా మజాలీ యితరచోట్లలోనిసైన్యమును గూర్చి సరియయినవివరాలు యీయగలనుగాని మిగతా వివరాలు తెలియవని నెహ్రూ ప్రత్యుత్తరమిచ్చారు.

పోర్చుగీసులు శక్తిని పెంచుకుంటున్నందున గోవా ప్రజలు భయానకులగుచున్నారని భారతదేశం చర్యతీసుకోకున్న వారు పలు కష్టాలకు గురియౌతారని శ్రీ ఎస్. జి. గోరే అన్నారు.

భారత వాయుపరిధి ఉల్లంఘన

పాక్ విమానాలచే నాల్గుసార్లు

న్యూఢిల్లీ, నవం 30

గడచిన మూడు నెలలలో పాకిస్తాన్ విమానాలు నాల్గోతడవ భారత వాయు పరధిని ఉల్లంఘించాయని ఇందులో మూడు జమ్మూ కాశ్మీరు ప్రాంతంలోను ఒకటి తూర్పు పంజాబ్ ప్రాంతంలోను జరిగిందని రక్షణమంత్రి శ్రీ వి.కె. కృష్ణమీనన్ నేడు లోకసభలో తెలిపారు. యుద్ధ విరమణలో జరిగిన ఉల్లంఘనలోనమితి కమిషనుకు నివేదింపబడినాయని ప్రకాశ్ వీర్ శాస్త్రి వేసిన ప్రశ్నకు సమాధానమిచ్చారుపీరు.

—

నంగల్‌లో ఉత్పత్తి అయ్యే నత్రజని ఎరువులు

న్యూఢిల్లీ, నవం 30

పంజాబ్ రైతులకు నంగల్ ఎరువుల ఫ్యాక్టరీలో ప్రస్తుతం ఉత్పత్తి చేయబడే వివిధరకాల నత్రజని ఎరువుల ఉపయోగం వాడకం గూర్చి తెలుపబడుతున్నదని రైతులకు ఈ ఎరువులగూర్చి బాగా ప్రచారము చేస్తేనేగాని వారు ఉపయోగాల తెలుసుకోజాలరని వాణిజ్యపరిశ్రమల ఉపమంత్రి శ్రీ సతీశ్‌చంద్ర నేడు రాజ్యసభలో తెలిపారు.

4 వ సంయుక్త వారం

తా: జగ్గయ్య, గుమ్మడి, కాంతారావు, రమణారెడ్డి, చలం, పద్మనాభం, హరినాథ్, రామకృష్ణ, జమున, సూర్యకాంతం, సూర్యకళ, రాజశ్రీ, పద్మిని, ప్రియదర్శిని, పార్వతి, కృష్ణవేణి.
సంగీతం:, వేణు.
సాగర్ హైద్రాబాద్. చిత్రా సికింద్రాబాద్.
ప్రతిరోజు 3 ఆటలు:- 2-30, 6-00. 9-30.
శ్రీ నివాస్- వరంగల్. శ్రీ ప్రభాత్- నిజామాబాద్.
—రామకృష్ణా పిక్చర్సు రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ విడుదల.

మీ అభిమాన థియేటర్లలో
మహత్తరమైన విడుదలకై నిరీక్షించండి:
సుఖీభవాస్:
బికారి రాముడు (తెలుగు)

తా: జి. వరలక్ష్మి, రాజసులోచన, మీనాకుమారి, కాంతారావు, సి. ఎస్. ఆర్. నాగభూషణం, రమణారెడ్డి.
నిర్మాత: బి. ఆర్. నాయుడు.
దర్శకత్వం పాలగుమ్మి పద్మరాజు
సంగీతం:- గోపాలం.
—సుందర్ పిక్చర్స్ సర్క్యూట్ విడుదల.

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

శనివారం డిసెంబరు 2

415.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 విజయవాడవలె, 8-00అం-వా, 8-15 హిం-వా, 8-30 బృందగానం, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 10-30 క్రికెట్ వ్యాఖ్యానము 11-40 మా ధ్య మి క పాఠశాలలకు, 12-10 మా ధ్య మి క పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కా ర్మి కు ల కార్యక్రమము, 1-00 వనితావాణి, 1-30 లలిత్ సంగీత్, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 క్రికెట్ వ్యాఖ్యానం, 3-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 బాలానందం, 4-15 క్రికెట్ వ్యాఖ్యానం, 5-05 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కన్నడ శ్రోతలకు, 7-00 తె-వా,7-15 పుస్తక సమీక్ష (ఉర్దూ), 7-30 ప్రసంగము, 7-40 హిందీ సాహిత్యకి సంభావనాయేఁ ప్రసంగము (హిందీ) మాఖన్ లాల్ చతుర్వేది, 7-50విరామ సంగీతం, 7-55 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 8-00 కాశ్మీరుపై ఆంగ్లప్రసంగం,8-15 వాద్యబృందము, 8-30 రేడియో న్యూస్‌రీల్, 8-40 విరామ సంగీతం, 8-45 ప్రస్తుత విశేషాలు - ప్రసంగము, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము డి.ఎల్. కాకా: సరోద్ వ్రిభుదేవ్ సర్దార్ (ఢిల్లీనుండి రిలే). 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

